సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 1 ఏప్రిల్ 2024 : పేజీలు 8

## ప్రజాదరణలో
# వంద రోజుల పాలన





- తెలంగాణ ఇచ్చిన సోనియా రుణం తీర్చుకున్న ప్రజలు
- తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- ఆస్తులు కాపాడుకుంటానికి పార్టీ వైపు చుస్తున్న వారికి నో ఎంట్రీ-మధుయాష్కి గౌడ్
- గెలిపించండి-సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా -సునీతా మహేందర్ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :వందరోజుల కాంగ్రెస్ ప్రజా పాలన తెలంగాణ ప్రజల ఆధార అభిమానాలు చురగొన్నదని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృఎత సాయి సమావేశం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కర్మన్ఘాట్ లోని కొత్త కావు యాదవ రెడ్డి గార్డెన్స్ లో జరిగినది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎమ్మెల్సీమాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ,

మిగతా 2లో

## నిరుపేదల సంక్షేమం కోసం
# మోదీ ప్రభుత్వం

### కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : నిరుపేదల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను రాష్ట్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేయలేదని ఆరోపించారు బీజేపీ చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. చేవెళ్ల సెగ్మెంట్ పరిధిలో ఆయన చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర ఆదివారం సాయంత్రం పరిగి నియోజకవర్గంలోని గాండేడు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలపై విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్, ఫసల్ భీమా యోజన, పీఎం ఆవాస్ యోజన పథకాలు రాష్ట్ర ప్రజలకు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా పార్టీలు తమ రాజకీయ స్వార్థంతో నరేంద్ర మోదీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలంగాణ బిడ్డలకు దక్కకుండా చేస్తున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. దేశ హితం కోసం రోజులో 20 గంటల పాటు నరేంద్ర మోదీ గారు పని చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించడం ద్వారా నరేంద్ర మోదీ ప్రభుత్వానికి తోడ్పాటునందించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలువునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును ప్రారంబించిన ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్.. కాప్రా డివిజన్,సిల్వర్ క్రిస్ట్ జనప్రియా కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసుకున్న సీసీ రోడ్డు పూర్తి అయిన సందర్బముగా ఆదివారం ఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పది సంవత్సరాల తరువాత ఈ సమస్య పూర్తి అయిందని అన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్,కాలనీ ప్రతినిధులు రజిత ,విపణి ,సీమ రెహ్మాన్ ,సత్యవతి ,శ్రీదేవి ,శుక్ల ,ఉషారాణి ,లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

# లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ఆదివారం కెపిహెచ్బి డివిజన్ 6 వ ఫేస్ లోని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి పీవీ నరసింహారావు పార్క్ అంబేద్కర్ పార్క్ లో ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

మిగతా 2లో

## సదరన్ ఇండియాలోనే మొట్ట మొదటి

# గాయాలకు మాత్రమే సంబంధించిన డాక్టర్ కేవి ఎన్ ఎన్ హాస్పిటల్

### డాక్టర్ కేవిఎన్ఎన్ అడ్వాన్స్డ్ వూడ్ హిలింగ్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా





మాదావూర్,మేజర్ న్యూస్ : మధుమేహంతొ మానవ శరీరం స్పర్శత కోల్పోయి అవయవాలను (కాళ్ళు, చేతుల వేళ్ళు) కోల్పోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో మలకపెట్ డాక్టర్ కేవి ఎన్ ఎన్ అడ్వాన్స్ వూడ్ హిలింగ్ క్లినిక్ ద్వారా చికిత్స అందించనున్నట్లు డాక్టర్ సంతోష్ మూర్తి, డాక్టర్ రిషికేష్ కొరడా తెలిపారు. మలక్ పెట్ లో ఆదివారం డాక్టర్ కేవిఎన్ఎన్ అడ్వాన్స్ వూడ్ హిలింగ్ క్లినిక్ లో పొడియాట్రి ఫ్లోర్ ను మలక్ పేట్ ఎమ్మెల్యే అహమద్ బలాల ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అహమద్ మాట్లాడుతూ ..ప్రతీ నెలకు తెలంగాణలో 300 నుండి 500 మంది మధు మేహం కారణంగా వాల పాదాలను మరియు కాళ్ళు కోల్పోతున్నారు. కాలిన గాయలతో క్రానిక్ వుండ్స్ తో బాధ పడుతున్న పేషంట్స్ కు నమ్మక తొ కూడిన చికిత్స ను అందించి వారి జీవన ప్రమాణలను మెరుగు పరుస్తున్నారు అని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో ఇది మొట్ట మొదటి క్లినిక్ అని అన్నారు.డాక్టర్ సంతోష్ మూర్తి గారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరలో మధుమేదాం పై ప్రజలకు అవగాహనా ఉన్నపటికీ ఇలాంటి చికిత్సల పై అవగాహన ఆవష్యం అన్నారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇప్పటికి అవగాహనా లేని కారణంగానే మధుమేహం పేషంట్స్ సంఖ్య నగరం లో కంటే గ్రామీణ ప్రాంతంలోనే పెరుగుతుందన్నారు.

# ప్రజాదరణలో వంద రోజుల పాలన

**మొదటి పేజి తరువాయి :** రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రామ్ రెడ్డి రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డిని ఘన విజయంతో గెలిపించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలలో తుక్కుగూడలో నిర్వహించిన సోనియా గాంధీ సభతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అదే తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో నిర్వహిస్తున్న భారీ బహిరంగ ను విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. తెలంగాణ లో జరుగుతున్న అభివృా ఎద్ధి మోడల్ దేశమంతటికి ఆదర్శం గా నిలుస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా అమలు కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాయన్నారు. వందరోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన నీతి నియమాలతో ముందుకెళ్తుందని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి లో సమావేశాలు నిర్వహించాలన్నారు. సమన్వయం లోపాలు లేకుండా కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ద్వారా పార్లమెంట్ పరిధిలో ని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమగ్ర అభివృాఎద్ధి జరుతుందన్నారు. మూసీని ప్రక్షాళన, సమగ్ర అభివృాఎద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ను సుసంపన్న రాష్ట్రం గా తీర్చుదిద్దెందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృాఎషి చేస్తుందన్నారు.మధుయాస్కి మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గ పాలన.. వంద రోజుల ప్రజాపాలన తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృాఎద్ధి లో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్తుందన్నారు. ఎల్. బి. నగర్ నియోజకవర్గం లో ప్రజా సమస్య లను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన ఆస్తులు, చేసిన కబ్జాలను కాపాడుకోవటం కోసం మళ్ళీ కాంగ్రెస్ లోకి రావాలని ప్రయత్నిస్తున్నాడని, ఆయన్ను కాంగ్రెస్ లోకి రానిచ్చే ప్రసక్తే లేదన్నారు. మల్కాజిగిరి లో ఎంపీగా గెలిపించి ప్రజలు ఇచ్చిన ఆత్మస్థైర్యం తో రేవంత్ రెడ్డి సీఎం వరకు ఎదిగారని పేర్కొన్నారు. కార్యకర్తలు అంతా పట్టుదలతో పని చేసి పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే నియోజకవర్గం లోని ప్రజా సమస్య లు సీఎం దృాఎష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ప్రధానంగా వరద నీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిది ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అమలు జరిగే విధంగా కృాఎషి చేస్తానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. ఇల్లు లేని వారికి కూడా త్వరలో ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని పేర్కొన్నారు . తమ కుటుంబం సేవలు ఉమ్మడి రంగారెడ్డిజిల్లా అంతా ఉన్నాయన్నారు. పట్నం మహేందర్ రెడ్డి రెండుసార్లు జిల్లా మంత్రిగా పనిచేసే ఎల్బీనగర్ నియోజకవర్గం తన సేవలందించారనిపేర్కొన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, మల్రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డి తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు లింగాల నాగేశ్వరరావు మంత్రి తుమ్మల నాగేశ్వరావు , మధు యాస్కి గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్ రెడ్డి, గజ్జి భాస్కర్ యాదవ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి,కార్పొరేటర్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ , సామ రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మ యాదవ్, మల్లారపు శాలిని, ప్రేమ్నాథ్ గౌడ్, ఉమా శ్రీనివాస్, నాయకులు జిట్టా సురేందర్ రెడ్డి, కృాఎష్ణ ప్రసాద్, గోపాల్ ముదిరాజ్, వసంత, అనసూయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృాఎద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఆనాడు వౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్లు, డ్రైనేజీ, పార్కులను ఎంతో సుందరంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం పార్కులను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉంటే తెలియపరచాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..

## కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ మహిళా సెక్రెటరీగా అన్నెం సదాలక్ష్మి భారీ మెజార్టీతో గెలుపు

చందానగర్,మేజర్ న్యూస్ : ఇటీవల జరిగిన కూకట్ పల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మహిళా సెక్రెటరీ గా చందానగర్ కి చెందిన అన్నెం సదాలక్ష్మి భారీ మెజార్టీ తో (99ఓట్ల తో) గెలుపొం దారు.. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు. తన పై నమ్మకం ఉంచి ఓట్లేసి గెలిపించిన తోటి లాయర్లకు సదాలక్ష్మి ధన్య వాదాలు తెలిపారు.



# నృత్యం



ఆండాళ్ కూచిపూడి నాట్యాలయ (మాదాపూర్) గురువు కందాల హరిణి శిష్యబృందం–తన్వికా,భవ్యశ్రీ,లహరి,ప్రతిజ్ఞ, ఇషితా,రుచీ,కీర్తిల కూచిపూడి నృత్యం అలరించింది ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది. –ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్



వందేమాతరం: వందేమాతరం చిత్రయూనిట్‌ను కళానిలయం ఏ.సురేందర్, పుష్పలత ఆధ్వర్యంలో సత్కరించారు. ఛత్రపతి శివాజీ స్ఫూర్తి పురస్కారాలను ప్రదానం చేసారు.త్యాగరాయగానసభలో ఈ కార్యక్రమం జరిగింది. **–ముషీరాబాద్,మేజర్న్యూస్**

# పుస్తకావిష్కరణ



డా.కుముదారెడ్డి(వైద్యురాలు, అమెరికా)రచన 'సెల్ఫ్ హెల్ప్ ఆయుర్వేద ఫర్ యూ' పుస్తకావిష్కరణ సభ రవీంద్రభారతిలో జరిగింది. బ్రహ్మానందమయి మాతాగా ఆధ్యాత్మిక మార్గాన్ని ఆమె స్వీకరించడం విశేషం!–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ..

## జర్నలిస్టుల సదస్సును

# విజయవంతం చేయండి

### టియుడబ్ల్యుజె మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 2 న జర్నలిస్టుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటన లో కోరారు. సదస్సులో ప్రజాస్వామ్యం లో ఎన్నికలు – ఓటు హక్కు అనే అంశం పై వక్తలు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈసిఐఎల్ ఏ ఎస్ రావు నగర్ లోని డాక్టర్ హోమీ జే బాబా కమ్యూనిటీ హాల్ లో ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమాని ముఖ్య అతిథులు గ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల నిఘా వేదిక తెలుగు రాష్ట్రాల కన్వీనర్ డాక్టర్ వివి రావు, ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి, టియుడబ్ల్యుజె ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, కోశాధికారి మహిపాల్ రెడ్డి లు హాజరువుతారని తెలిపారు. సదస్సు లో మేడ్చల్ జిల్లాలో లోని వివిధ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు తరలి వచ్చి విజయవంతం చేయాలనీ బాలరాజు కోరారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్న ఇండిక్ ఇంటర్నేషనల్

# స్కూల్‌పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్న ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ పై ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని, లేనియెడల రానున్న రోజుల్లో ఏబీవీపీ తీవ్రంగా ఉద్యమిస్తుందని, ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ వంటి బ్లాక్ మార్కెట్ స్కూల్స్ కు బుద్ధి చెప్తుందని ఏబీవీపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్ హెచ్చరించారు. ఆదివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ మేడ్చల్ జిల్లా కొంపల్లి నగర ఆధ్వర్యంలో పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాని, ఫీజు నియంత్రణ చట్టాని ఉలంగించి ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజు వసూళ్లు చేస్తూ అన్యాయాన్ని ఎదిరించి ప్రశ్నించిన విద్యార్థి తల్లీదండ్రుల ఎదుటే ఫీజు చెల్లించలేదని కారణంతో విద్యార్థికి అక్రమంగా టిసి ఇచ్చింది ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్. దీనిపై స్పందించిన విద్య ఉన్నత అధికారి ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ కు నోటీసులు జారీ చేయగా వాటిని పెడచెవిన పెట్టి నోటీసులకు వ్యతిరేకంగా విద్యా ఉన్నత అధికారులను అగౌరవ పరిచేలా వ్యవహరిస్తుంది ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం. అర్హత లేకున్నా సిబిఎస్ఈ పేరిట 8వ తరగతి వరకు అక్రమంగా విద్యని అందిస్తూ ఫీజుల దోపిడీతో తల్లీదండ్రులను మోసం చేస్తుందన్ని పేర్కొన్నారు. అక్రమంగా పుస్తకాలు అమ్మడమే కాకుండా యూనిఫామ్స్, ఐఐటీ పేరిట పెద విద్యార్థుల తల్లీదండ్రుల రక్తని తాగుతున్నారన్ని మండిపడ్డారు.

# ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలి



- పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుంది
- కుర్మిద్ద ఎంబి కర్మెల్ చర్చ్ పాస్టర్ కె.దినాకర్
- కుర్మిద్దలో నిరాడంబరంగా ఈస్టర్ వేడుకలు

యాచారం మేజర్ న్యూస్ (, మార్చి 31 ) : ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలని పాస్టర్ కె.దినాకర్ అన్నారు. యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద ఎంబి కర్మెల్ ప్రార్ధన మందిరంలో ఈస్టర్ పండుగ సందర్భంగా స్థానిక సంఘ పాస్టర్ కె.దినాకర్ ఆధ్వర్యంలో ప్రార్ధనలతో, సంకీర్తనలతో చర్చ్ మారుమోగింది. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఉదయం తెల్లవారుజామునే సిలువ గుట్టకు వెళ్లి పాటలు, ప్రార్ధనలతో ఏసుక్రీస్తును ఆరాధించారు. అనంతరం సంఘ దేవాలయంలో సంఘస్థులు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కె. దినాకర్ మాట్లాడుతూ... మానవాళి పాపుముల నిమిత్తం మరణించిన మూడవ రోజున మృత్యుంజయుడై లేచిన రోజునే ఈస్టర్ వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తు సిలువపై ప్రాణత్యాగం చేసి మూడవ రోజైన ఆదివారం పునరుత్థానుడై సజీవుడుగా మృత్యువును గెలిచి తిరిగి లేచాడని చెప్పారు. ఏసుక్రీస్తు మరణాన్ని గెలిచి తిరిగి లేచినందున వలన మానవాళి పాపముల నుండి వారిని విడిపించే రక్షకుడిగా ఉన్నాడన్నారు. ప్రేమ, సహనం శాంతిని పంచిన కరుణామయుడు ఏసుప్రభువు అని, ఆయన ప్రేమా స్వరూపుడని తెలిపారు. సమస్త మానవాళికి ఏసుక్రీస్తు సర్వలోక రక్షకుడని కొనియాడారు. సర్వమానవాళి మనుగడ కోసం ఏసుక్రీస్తును ఆదర్శంగా తీసుకొని ఏసుక్రీస్తు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ నమ్ముకొని యేసును ఆరాధించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏసు ప్రభువు చూపిన మార్గంలో నడుస్తూ ఇతరుల పట్ల క్షమాగుణం, పరోపకారం, ప్రేమ, దయ కలిగి ఉండాలన్నారు. ఏసుక్రీస్తు పునరుత్థానమే లోకానికి మహా గొప్ప దినం అన్నారు. పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుందన్నారు. పాపక్షమాపణ కోసమే ఏసుక్రీస్తు సిలువ మరణం పొందారని కొనియాడారు. సమాజంలో శాంతిని సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పేందుకు ఏసుక్రీస్తు అనుసరించిన నిన్ను వలే నీ పొరుగువాన్ని ప్రేమించు అనే బోధనలు మానవులంధరూ అనుసరించదగినవన్నారు. ఏసుక్రీస్తును సిలువకు వేసిన బటులను సైతం ఆయన క్షమించచాడని, ఆలాంటి త్యాగ మూర్తిని స్మరించుకోవడం శ్రేయస్సుకరం అన్నారు. ప్రతి రోజు బైబిల్ చదవడం ద్వారా సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పిస్తుందన్నారు. అనంతరం ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంఘంలో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ ఈస్టర్ వేడుకల్లో సంఘస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

-మూడోసారి దేశానికి ప్రధాని మోడీయే -దేశానికి మోడీ పాలన శ్రీరామరక్ష -కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మే స్థితిలో లేరు -400సీట్లతో దేశంలో మళ్లి బీజేపీదే అధికారం -బీజేపీ జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 31) : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ.... చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని, మూడవ సారి దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ అవుతారని ధీమా వ్యక్తం చేశారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత బీజేపీకి, నరేంద్రమోడీకి దక్కిందన్నారు. ప్రపంచంలో ఐదో సంపన్న దేశంగా భారతదేశాన్ని ఉంచిన ఘనత ప్రధాని మోడీది అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటిల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంట్ కోతలతో పాటు కరువు వచ్చిందన్నారు. దేశానికి నరేంద్రమోడీ పాలన శ్రీరామరక్ష అని, మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. దేశ రక్షణ, ప్రజల భద్రత విషయంలో మోడీ తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శమన్నారు. తెలంగాణను అప్పుడు కేసీఆర్ కుటుంబం దోచుకుంటే, ఇప్పుడు రాహుల్‌గాంధీ టీం దోచుకుంటుందని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లతో దేశంలో మళ్లి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## ఉప్పల్ స్టేడియంలో దేవేందర్‌గౌడ్ పేరు




మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి31): నగరంలోని విశాఖ ఉప్పల్ క్రికెట్ స్టేడియంలోని గేట్‌కు మాజీ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ ఉంది.తూళ్ల దేవేందర్‌గౌడ్ మేడ్చల్ అసెంబ్లీ నుండి టిడిపి నుండి వరసగా మూడు సార్లు గెలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హోం , సినిమాటోగ్రఫీ మంత్రిగా పనిచేశారు.2003లో స్టేడియం నిర్మాణ కోసం శంకుస్థాపన చేశారు.ఆయన చేసిన సేవలకు గుర్తుగా 5వ గేట్‌కు దేవేందర్‌గౌడ్ పేరు పెట్టారు.

## వ్యాపారులు ప్రతి ఒక్కరు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి : కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 31): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారులు అందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార లైసెన్స్ తీసుకోకుండా పలుమార్లు కార్యాలయ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న పలువురు వ్యాపారులకు హెచ్చరిక నోటీసులు జారీ చేశామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పలు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు ట్రేడ్ లైసెన్సులను తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరమునకు ముందస్తుగా వ్యాపార లైసెన్సులు రెన్యువల్ చేసుకున్న పలువురు వ్యాపారులను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,ఇ.ఇ హరీష్, భానుమతి, రోజా, కార్తీక్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చంపేట, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ సమావేశాన్ని విజయవంతం చేయండి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 31 )పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నాగర్ కర్నూల్ రోడ్ ఏసిఆర్ గార్డెన్స్ అచ్చంపేటలో నిర్వహించనున్న అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల బూత్ లెవెల్ ఏజెంట్ శిక్షణ సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సిడబ్ల్యూసి ప్రత్యేక అహ్వానితులు చల్ల వంశీ చంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపి అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విభాగం ఏఐసీసీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు అయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు మానయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసిలు, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బ్యాగరి కాపర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గాదే సత్తయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): తెలంగాణ మాల బ్యాగరి కాపర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కందుకూరు గ్రామానికి చెందిన గాదే సత్తయ్యను ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు చెన్నకేశవులు సమక్షంలో కమిటీ ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా గాదే మల్లేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాదే కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ...తెలంగాణ మాల బ్యాగరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి పెన్షన్లు అందజేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ హెల్త్ కార్డులను అందజేయాలని, ప్రమాదంలో చనిపోయిన వారికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. తక్షణ దహన సంస్కారాలకు మండల రెవెన్యూ అధికారి ద్వారా 20 వేలు అందజేయాలని, ప్రతి కాటి కాపరికి 25 వేతనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్

# జన్మదినోత్సవాన్ని దిగ్విజయం చేయాలి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్

60వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమ వారం నాంపల్లి గృహకల్పలోని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో జన్మదినోత్సవ వేడుకలను పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నందున, ఈకార్యక్రమాన్ని భారీగా నాల్గవ తరగతి ఉద్యోగులు తరలిరావాలని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా కొండూరు గంగాధర్ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యలపై తన గళాన్ని విప్పి,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ అందిస్తున్న సేవలను మర్చిపోలేనిదన్నారు. గడ్డం జ్ఞానేశ్వర్ ఉద్యోగుల పాలిట ఆపద్భందువుగా పనిచేస్తున్నారని,ఆయన జన్మదినోత్సవ వేడుకలను

**-జి.ఎస్. కొండూరు గంగాధర్**

ఉద్యోగులతోకల్సి పెద్ద ఏత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జన్మదినోత్సవ వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్, సహా అధ్యక్షులు కస్తూరి వేంకటేశ్వర్లు, టి.జి.ఓ. ఏలూరి శ్రీనివాసరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, శ్యామ్,టి.ఎన్. జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు ఎం. జగదీశ్వర్,కస్తూరి వేంకట్,టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఏస్.ముజీబ్‌హుస్సేనీ (ముజీబ్) తదితరులు పాల్గొంటున్నట్లు కొండూరు గంగాధర్ తెలిపారు. ప్రారంభంలో సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రతినిధులతో ఏప్రిల్,1వ తేదిన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించిన అనంతరం అందరికి భోజన ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్.. సైనిక్ పూరి పార్క్ లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియో జక వర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి వాకర్స్ తో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పట్నం సునీతమహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో రాష్ట్రానికి చేసిందేమీలేదని మల్కాజ్గిరి ప్రాంతంలో శంకుస్థాపనలు చేసి అన్ని పనులు గాలికి వదిలేసారని, రాబోయే రోజుల్లో అభివృాఎద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి , కొత్త అంజి రెడ్డి , పెద్ది నాగరాజు ,లింగం ,శివ,సత్యనారాయణ , శ్రీహరి , బాలయ్య ,అశోక్ బాలరాజ్ ,హరి ,గిరి ,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




కాప్రా, మేజర్ న్యూస్.. ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్లలో ని బాపిస్ట్ చర్చిలో ఆదివారం నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు పునరుజ్జీవవానికి గుర్తు మరణం పై ఏసు సాధించిన విజయానికి ప్రతీక అని ఆ యేసయ్య దీవెనలు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లురి అంజయ్య, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ల్యాంబ్ చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని లిటిల్ ల్యాంబ్ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. రెవరెండ్ డా. కె. సుదర్శన్‌రావు ప్రార్థనతో ఆదివారం ఈస్టర్ వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం అతిథి, స్పీకర్ పాస్టర్ జె. రాజ్‌కుమార్ ఈస్టర్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటి వారు టి. ఎస్. బాబూరావు, జార్జ్ ముల్లర్, భానుకిరణ్, ఎన్. జాన్, సురేష్‌కుమార్, జాకబ్‌ప్రసాద్, విజయలక్ష్మి, లాజరస్ తదితరులు పాల్గొనగా, వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఒకరి కొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్.. ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈసీఐఎల్ ఫస్ట్ సిఎస్.ఐ హాలో క్రాస్ చర్చ్ పాస్టర్ రాహుల్ పాల్ గారి ఆహ్వానం మేరకు చర్చిలో ఈస్టర్ వేడుకల్లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు పునరుజ్జీవవానికి గుర్తు మరణం పై ఏసు సాధించిన విజయానికి ప్రతీక అని, ఆ యేసయ్య దీవెనలు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

## సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన జస్మత్ పటేల్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలోని దూద్‌బౌలి,మహరాజ్‌గంజ్‌లోగల శ్రీసరస్వతి శిశు మందిర్ విద్యార్థిని,విద్యార్థులకు సేవా భారతి ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ ప్రారంభించారు. ఈ కోర్సులో టేలి ,జి.ఎస్.టి., జావా,పైథాన్, ఏక్సెల్‌వంటి కోర్సుల్లో ఉచితంగా శిక్షణను ఇస్తున్నట్లు సేవా భారతివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,సేవా భారతి చార్మినార్ శాఖ అధ్యక్షులు సచిన్ దామోదర్ సోనీ,ఆర్.కె.జైన్,మయూర అగర్వాల్,వినయ్ భూషణ్,విశాల్ ఖన్నా,అవధ్ నాథ్, రాజేంద్ర విజయ్ వర్గీ, నితిన్ చౌహాన్, హరినాథ్, పియూష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.



కాప్రా ,మేజర్ న్యూస్ ..చర్లపల్లి సిరి గార్డెన్ లో ఆదివారం చర్లపల్లి డివిజన్ పార్టీ సీనియర్ నాయకుడు నేమూరి మహేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పలు డివిజన్ ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కార్యకర్తల విస్తృాఎతస్థాయి సమావేశం ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్త కావు యాదవ రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి హాజరైన పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్ కి గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.... **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్**

# చేవెళ్ల పార్లమెంట్ స్థానంపై బీజేపీ జెండాను ఎగురవేస్తా : కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అసెంబ్లీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అసెంబ్లీ కన్వీనర్ పొన్నామోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన రాజేంద్రనగర్, ఉప్పర్ పల్లి, పిఆర్ ప్యాలెస్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అథిధిగా చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. చేవెళ్ల పార్లమెంట్ స్థానంపై బీజేపీ జెండాను ఎగుర వేస్తానన్నారు. ఎన్నికల నేపథ్యంలో తాను చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. యాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నేరుగా తెలుసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ప్రతీ గ్రామంలో తాగు నీటి, సాగునీటి సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయని విశ్వేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతులు కల్పించడంలో గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చేవెళ్ల ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మరో వారం రోజుల్లో హైదరాబాద్ నగర ప్రాంతాల్లోనూ ప్రజా ఆశీర్వాద యాత్రతో పాటూ.. పూర్తి స్థాయి ప్రచారం మొదలు పెదతామన్నారు. బీజేపీని గెలిపించి నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిని చేయడానికి ప్రతీ కార్యకర్త చిత్తశుద్ధితో పని చేయాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలువునిచ్చారు. బూత్ స్థాయి నాయకులు ప్రతీ కార్యకర్తను మమేకం చేయడం ద్వారా పార్టీని గెలిపించాలని సూచించారు.



# లక్కీ కబాబ్ హోటల్‌ను ఘనంగా ప్రారంభించిన సనత్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కొలను బాల్ రెడ్డి



సనత్ నగర్, మేజర్ న్యూస్ : సనత్ నగర్ స్వామి టాకీస్ రోడ్డు లైన్ లో లక్కీ కబాబ్ హోటల్ ను ప్రోపరేటర్ హర్షద్ ఆధ్వర్యంలో సనత్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కొలను బాల్ రెడ్డి సుభాష్ నగర్ కైలాష్ నగర్ ప్రెసిడెంట్ భోగి బాల్ రాజు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు వచ్చిన ముఖ్య అతిథులకు హర్షద్ పూలదండలతో శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా హర్షద్ మాట్లాడుతూ సనత్ నగర్ లక్కీ కబాబ్స్ హోటల్ ను రంజాన్ మాసంలో ప్రారంభించడం అలాగే ముఖ్య అతిథులు డివిజన్ ప్రెసిడెంట్ కోలను బాల్ రెడ్డి సుభాష్ నగర్ కైలాష్ నగర్ ప్రెసిడెంట్ భోగి బాల్ రాజు చేతుల మీదుగా ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉందని మా హోటల్లో చికెన్ బిర్యాని ఇండియన్ చైనీస్ ఐటమ్స్ అన్ని అందుబాటులో ఉంటాయని మంచి క్వాలిటీ మంచి క్వాంటిటీ తో అతి తక్కువ ధరలకే కస్టమర్లకు అందిస్తామని సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో అంజద్ అబ్దుల్ రషీద్, రజాక్, మల్లికార్జున్, షఫీ, అజార్, అనిల్, మాంకార్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ సహకారంతో అంబీర్ చెరువును అభివృద్ధికి కషి చేస్తా

## కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మరియు 8 వ వార్డు కార్పొరేటర్ సురేష్ రెడ్డి తో కలిసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ చెరువు అపరిశుభ్రం వలన, పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమలు పెరిగి స్థానికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు అంబీర్ చెరువును పరిశీలించడం జరిగిందని అన్నారు. దోమల నివారణ, డెంగ్యూ, మలేరియా రోగాల నుంచి ప్రజలను రక్షించేందుకు, దుర్వాసన సమస్యను పరిష్కరించేందుకు అంబీర్ చెరువులో గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో తో అంబీర్ చెరువును అత్యంత సుందరంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. చెరువులో కలుషిత నీరు చేరకుండా, కబ్జాలకు గురి కాకుండా పూర్తి స్థాయిలో సంరక్షిస్తామని తెలియజేశారు. అదేవిధంగా చెరువును పూర్తిస్థాయిలో అభివృఎద్ధి చేసి ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని అన్నారు. చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలను ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నవీన్ నాయుడు, ధర్మ రెడ్డి, వేణు గోపాల్ రాజు, రమేష్, శివ, మనోహర్, రఘు, రాము, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



### గొందళి సమజ్ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : ఏకనాథ్ దునిగే



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :గొందళి సమాజ్ సంఘం అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమూల రేవంత్ రెడ్డికి గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాథ్ దునిగే వినతి పత్రం అందజేశారు. ఆదివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం ఏక్ నాథ్ దనిగే మాట్లాడుతూ గొందళి సమాజ్ సంఘం అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని ప్రత్యేక కార్పొరేషన్ తోనే అభివృఎద్ధి సాధ్యమవుతుందని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గొందళి సమాజ్ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెంకట యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో కూడిన భక్తితోనే భగవత్ సాక్షాత్కారం

▶▶ ప్రతిఫలాపేక్ష లేని దాతృత్వంలో భగవంతుడుంటాడు ▶▶ దాన గుణంతోనే- భగవద్దర్శనం

▶▶ ఆధ్యాత్మిక ధార్మిక సమ్మేళనంలో భగవాన్ శ్రీ రామదూత స్వామి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఋజువర్తన ,దాన గుణం,నిబద్ధతతో జీవించే ప్రతి మనిషిలో దైవత్వం దాగి ఉంటుందని శ్రీ రామదూత స్వామి అన్నారు.అనవసరమైన కోరికలతో ,స్వార్థ చింతనతో కుటుంబాలలో అశాంతి పెరిగిపోతున్నదని ఆయన పేర్కొన్నారు.ఆదివారం నాడు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఆధ్యాత్మిక, ధార్మిక సమ్మేళనం ఘనంగా నిర్వహింపబడింది.సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రతం,వేణు దత్తాత్రేయ అభయ మాల ధారణ,దీక్షలు మున్నగు ప్రత్యేక పూజలను భగవాన్ శ్రీ రామదూత స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.
కార్యక్రమంలో ప్రధాన అతిథిగా రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు సతీ సమేతంగా పాల్గొని,ప్రత్యేక పూజలు చేశారు.
వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఈటెల రాజేందర్, దాసోజు శ్రావణ్,బూడిద బిక్షమయ్య గౌడ్, ఎం.ఎన్.అర్ గ్రూప్ విద్యాసంస్థల డైరెక్టర్, పలువురు పారిశ్రామిక వేత్తలు, వైద్య నిపుణులు,
విద్యాసంస్థల అధిపతులు,న్యాయవాదులు ధార్మిక వేత్తలు, ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నంత వరకు వేద మంత్రోచ్చరణలతో అక్కడి ప్రాంగణమంతా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లినట్లుగా ఉంది.భక్తుల భజనలతో, భగవత్ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఎక్కడా ఏ లోపం రాకుండా భోజన ఏర్పాట్లను,ఇతర సౌకర్యాలను నిర్వాహకులు చక్కగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులను ఉద్దేశించి భగవాన్ శ్రీ రామదూత గారు ప్రసంగించారు.గత మూడేళ్ళుగా హిమాలయాలలో అనేక బీజాక్షర మంత్రాలను ఉచ్చరిస్తూ నిర్వహించిన యజ్ఞ ఫలితాన్ని ప్రజలకు ధారపోస్తున్నట్లు తెలిపారు.ప్రతి మనిషి తాను జీవించి ఉన్నంతవరకు సాటివారికి సహాయపడటంలో ముందుండాలని ఆయన అన్నారు.అనేక బీజాక్షర మంత్రాలను రాగయుక్తంగా పాడుతూ ,వాటి గొప్పదనాన్ని తెలియజేస్తూ, భక్తులకు సన్మార్గాన్ని బోధించారు.

# నాణ్యమైన పట్టు వస్త్రలకు కేరాఫ్ అడ్రస్‌గా ఇండియన్ సిల్క్ గ్యాలరీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :నాణ్యమైన పట్టు వస్త్రాలకు కేరాఫ్ అడ్రస్ గా ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిలుస్తుందని తెలంగాణా హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ అన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఆదివారం ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన సిల్క్ ఎగ్జిబిషన్ ను ఆమె సింగర్ ఉషతో కలిసి ప్రారంభించారు. చేనేతకళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. ప్రతిఒక్కరూ చేనేత ఉత్పత్తులను ధరించి వారికి తోడ్పాటు అందించాలని కోరారు. సింగర్ ఉష తన గానంతో ఓ మధురమైన పాటను పాడారు. సిల్క్ మార్క్ లో నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరలకే అందిస్తూ చేనేతకారులను ప్రోత్సహిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ వినియోగదారులకు అందిస్తున్న నిర్వాహకులు శ్రీనివాసరావు కృష్ణి శైలజా రామయ్యార్ అభినందించారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 80 స్టాల్స్ లో ఏర్పాటుచేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ తెలిపారు. పోచంపల్లి, చెందేరి, ఇక్కత్, నానాయత్పేట్, బెనారస్, కొలకతాకు చెందిన విభిన్నమైన అరుదైన చీరలను ఏర్పాటుచేశామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, శ్రీదేవి నిరుప్, డాక్టర్ సుధావాణి, వాణి మోచెర్ల పాల్గొన్నారు. ఏప్రిల్ 7 వరకూ ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# మరో అవకాశం.. యువతే కీలకం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని, ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఎంతో కీలకమని, ముఖ్యంగా యువత ఓటరుగా నమోదు అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నామని బిక్షపతి యాదవ్ అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని బండారి లేఔట్ లో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లుగా ఓటు హక్కు అనేది ప్రతి సామాన్యుడి చేతిలో వజ్రాయుధం. ఈ ఓటు హక్కు ద్వారానే ప్రతి సామాన్యుడు కూడా రాజాధికారంలో పాలు పంచుకోవాలి కానీ ప్రస్తుతం ప్రతి ఎలక్షన్స్ లోనూ ఓటింగ్ సరళి అనేది ప్రతి నియోజకవర్గంలో కూడా చాలా తక్కువ శాతం నమోదవుతుందని అన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అధికారం ఉన్నదని విర్రవీగే ప్రతి నాయకుడికి ఓటర్ తన ఓటు హక్కుతోనే సమాధానం చెప్తూ ఉంటారని, ఓటింగ్ గురించి ఓటర్ అవగాహన సదస్సులు నిర్వహించాల్సిన స్థానిక ప్రభుత్వాలు దాన్ని విస్మరించడం ద్వారానే ఓటింగ్ శాతం అనేది తక్కువగా నమోదు అవుతుందని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడం ద్వారా రాజ్యాంగబద్ధంగా లభించే ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం కలుగుతుంది అనే ఉద్దేశంతో ఈరోజు ఉచిత ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సంబంధిత డాక్యుమెంట్లు తీసుకువచ్చిన ప్రజలకు వెంటనే ఆన్లైన్లో ఓటర్ ఎన్రోల్మెంట్ పూర్తి చేసి వారికి అక్నొలెడ్జిమెంట్ నెంబర్ను కూడా అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్, శివ, సచిన్ మాలిక్, నరసింహారెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల ప్రవాహం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికల ప్రవాహం కొనసాగుతుంది. చేరికలను ఆహ్వానించాలని హస్తం పార్టీ నాయకత్వం నిర్ణయించడంతో ఇతర పార్టీలకు చెందిన నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుం టున్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 33 డివిజన్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఎం శివ నాగరాజు యాదవ్, బిఆర్ఎస్ 28వ వార్డు ప్రెసిడెంట్ ఎక్స్ వర్డ్ మెంబర్ ఏ రాములు యాదవ్, 12 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు, బిఆర్ఎస్ నాయకులు ముప్పు బిక్షపతి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కెసిఆర్ అవినీతి పాలన అరచకపు రాజకీయం నుండి వెనుతిరిగి బిఆర్ఎస్ పార్టీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిస్వర్థ సేవ, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున ఎన్నో అభివృఎద్ధి పనులు చూసి కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చెరటం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకు పోతున్న బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రత్యర్థులు అందరికన్నా ముందుగానే ప్రచారం చేపట్టిన ఆయన ప్రజా ఆశీర్వాద యాత్ర పేరుతో ప్రజలతో మమేకమవుతున్నారు. యాత్రలో భాగంగా ఆదివారం అయన పరిగి నియోజకవర్గం లోని మొహమ్మదాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. మొహమ్మదాబాద్, కొలింపల్లి, కాచిన్ పల్లి, మొకర్లబాద్, చౌదర్ పల్లి, బోరింగ్ తండా గ్రామాల్లో యాత్ర నిర్వహించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి స్థానికులతో ముచ్చటించారు. తాను లోక్ సభ సభ్యుడిగా చేసిన అభివృఎద్ధిని గ్రామస్తులకు గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి తన గెలిపించడం ద్వారా నియోజకవర్గంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. దేశం మొత్తం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటుందని ఆయన వివరించారు. బిజెపి పాలనలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి వారికి వివరించారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీ బీరప్ప స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, బీరప్ప నగర్ శ్రీ బీరప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఆదివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో వచ్చేనెల 15వ తారీఖున జరిగే శ్రీ బీరప్ప స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ లను దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

# కజకిస్థాన్ గౌరవ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ కు 'మెడల్ ఆఫ్ హానర్' ప్రదానం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ అయిన డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌కు ప్రతిష్టాత్మకమైన 'మెడల్ ఆఫ్ ఆనర్ 2024'ను ప్రదానం చేశారు. చెన్నైలోని ఐటీసీ గ్రాండ్ చోళాలో జరిగిన వేడుకలో తమిళనాడు గవర్నర్ తిరు ఆర్ఎన్ రవి అందించారు. కజకిస్తాన్, భారతదేశం మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, పర్యాటకం, కళలు, సంస్కృఎతిని పెంపొందించడంలో ఆయన చేసిన కృఎషికి గుర్తింపుగా ఈ పతకాన్ని అందజేశారు. రెండు దేశాల మధ్య పరస్పర అవగాహన, సహకారం పెంపొందించడంలో ఆయన అంకితభావం, నిబద్ధత తిరుగులేనిది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సంబంధాలను బలోపేతం చేయడంలో ఎంతగానో కృఎషి చేశారు. హానరరీ కాన్సులర్ కార్ప్స డిప్లొమాటిక్ – ఇండియా (హెచ్‌సీసీడీ – ఇండియా) 1995లో స్థాపించబడింది. ఇది దేశ, విదేశాలలో గౌరవ కాన్సులర్ అధికారుల మధ్య పరస్పర అవగాహన, బలోపేతం లక్ష్యంగా పని చేస్తుంది. సమాచారం, ఆలోచనల మార్పిడి ద్వారా అంతర్జాతీయ సంబంధాలలో గౌరవ కాన్సుల్స్ జనరల్, గౌరవ కాన్సుల్స్ పాత్రను మెరుగుపరచడానికి ఈ సంస్థ ప్రయత్నిస్తుంది. ఈ కార్యక్రమంలో హెచ్‌సీసీడీ ప్రెసిడెంట్ కేఎల్ గంజు, సెక్రటరీ పురుషోత్తం భగేరియా తదితరులు పాల్గొన్నారు.

# బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ గుడిలో హుండీల లెక్కింపు



సనత్‌నగర్, మేజర్‌న్యూస్ : బల్కంపేట ఎల్లమ్మ తల్లి గుడిలో హుండీల ద్వారా రూ.40,01,324/- ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ కుంట నాగరాజు తెలియ చేసారు. నోట్ల రూపం లో రూ.38,12,468 రాగా, నాణేల రూపేణ రూ.1,08,308 వచ్చింది. అన్నదాన హుండీ ద్వారా రూ.80,548 వచ్చింది. ఈ - హుండీ ద్వారా రూ.3,45,501 వచ్చింది. యూ యస్ డాలర్లు 56, కెనడా డాలర్లు 7, యూ కే పౌండ్స్ 20, ఆస్ట్రేలియా డాలర్లు 5, మలేషియా రింగిట్స్ 1, ఖతార్ రియల్స్ 5 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మ కర్తల మండలి అధ్యక్షుడు కొత్తపల్లి సాయి బాబా గౌడ్, పాలక మండలి సభ్యులు కూతురు నరసింహ, ఏ ప్రభు గౌడ్, ఏ పుష్ప లత, సురేష్ గౌడ్ మరియు దేవస్థానం సిబ్బంది, యింకా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీదేవి ఈ కార్య క్రమాలు పర్యవేక్షించారు.

# ప్రభూత్వ భూములపై ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరిస్తారా...?

- ఫిరంగినాలాను రక్షించాలని ఫిర్యాదు చేసిన వారిపై ప్రత్యేక్షంగా బెదిరింపులు
- క్షేత్రస్థాయిలో ఎం జరుగుతుందని ప్రశ్నించిన మీడియా ప్రతినిధులను హెచ్చరిస్తున్న అధికారులు
- ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తాం



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 31) : ప్రభూత్వ భూములు, చెరువులు, కాలువలు అన్యాక్రాతం అవుతున్నాయని వాటిని పరిరక్షించాలని ప్రశ్నించిన వారిపై కే సులు పెడతామని శంషాబాద్ మండల అధికారులు స్వయానా తహసీల్దార్ ఫిర్యిరుదు చేసిన వారిపై, ప్రశ్నించిన వారిపై కేసులు పెడతామని బెదిరింపులకు దిగడం గమనార్హం. మొన్న శంషాబాద్ మండల పరిధిలోని చూదర్‌గూడ గ్రామంలో గత వైభవ చరిత్రగల ఫిరంగి నాలాను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపార దుండగులు నాలాను పూర్తిగా పూర్చేసి కబ్జాచేసి తమ యొక్క కంపెనీలకు దారులు నిర్మించుకుంటున్నారనీ.. దీనివల్ల ఫిరంగి నాలా పూర్తిగా కనుమరుగై చూదర్‌గూడ గ్రామాని చెందిన పెద్దచెరువుకు పూర్తిగా నీటి ప్రవాహం నిలిచిపోయి చెరువుకూడా పూర్తిగా నీరులేక ఎండిపోయి కనుమరుగైయే అవకాశముంద నీ.. తద్వారా చూదర్‌గూడ గ్రామానికి పూర్తిగా నీటి ఎద్దడి ఎర్పడే పరిస్థితి వుందని చౌదర్‌గూడ గ్రామస్తులు, సీపీఎం పార్టీ నాయులు కలిసి అన్యాక్రాం అవుతున్న ఫిరంగినాలాను పరిశీలించి దీనిని వెంటనే ఆపాలని సదరు కబ్జాదాలుపై ప్రభూత్వ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సంబందిత నీటిపారుదల అధికారులకు, మండల తహసీల్దారుకు వారు వివిద మాద్యమాల రూపంలో రాతపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. ఇంత జరుగుతున్న ఈ విషయంపై ప్రభూత్వ అధికారులు స్పందించకపోగా... ఫిర్యాదు చేసిన వారిపై, ఈ విషయంపై ప్రశ్నించిన మీడియా ప్రతినిధులపై, తమ సిబ్బందితో బయటికి తోసేస్తూ మీపై కేసులు పెతామని తహసీల్దారు బెదింపు చర్యలకు దిగడం హెచ్చరించడం దేనికి సంకేతమో వారే తెలుపాలి. ఫిరంగినాలాపై ఇంత జరుగుతున్న తహసీల్దారు సంఘటనా స్థలానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించక పోవడం ఆశ్చర్యయార్ధంగా వున్నది...? ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే ఇలా ప్రవర్తిస్తే వ్యవస్థ ఎమౌతుందని ప్రజలు అనుకుంటున్నారు. ఎన్నికల నియామళి ప్రకారం నా అనుమతి లేకుండ మా కార్యాలయానికి ఎలా వస్తరని మీపై కేసులు నమోదు చుయిస్తామని సదరు ఫిర్యాదుదారులపై బెదిరింపులకు దిగడం ఎంటని వారు ప్రశించారు. భూ కబ్జాదాలను వదిలేసి మాపై కేసులు పెడతామని బెదించడం ఎమిటని ప్రశ్నించారు. ఇలాంటి అధికారులు మకొద్దని ఇలాంటి వారి వల్ల శంషాబాద్‌లో ప్రభూత్వ భూములకు రక్షణ వుండదని ఎమ్మార్వో కార్యలయం ముందు బైఠాయించి కొంతసేపు ధర్యాకు దిగడం అలోచించాల్సిన విషయం. సదరు తహసీల్దారుపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసామని నినాదాలు చేయడం జరిగింది. ఇప్పటికూనా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్పందించి శంషాబాద్‌లో ప్రభూత్వ భూములను జలవనరులను, కుంటలను కపాడాలని విన్నవించారు. లేదంటే ఈ వనరులన్నీ కగితాలకే పరిమితమైయే దుర్బర పరిస్థితి ఏర్పడుతుందని ఫిర్యాదుదారులు అంటున్నారు.




శంషాబాద్ సీపీఎం మండల కార్యదర్శి నీరటి మల్లేష్ ఈ విషయంపై మాట్లాడతు... ప్రభూత్వ భూములకు రక్షకులుగా వుండాల్సిన అధికారులు కబ్జాదారులకు వత్తాసు పలికినట్లుందన్నారు. అన్యాక్రాంతమౌతుందని ఫిర్యాదు చేసిన వారిపై ప్రభూత్వ అధికారులే ప్రత్యేక్ష బెదింపు హెచ్చరికలు చేయడం ప్రజాత్వయంయలో అంతవరకు సమంజసమో ప్రజలు గమనించాలన్నారు. అధికారులు ప్రజలకోసం పనిచేస్తున్నారా...లేక ఇంకెవకోసమా...?అని ఆయన ఈసందర్భంగా ప్రశ్నించారు. అధికారుల తీరు మారకపోతే ప్రజా సమస్యలపై విచారణ చేయకపోతే సీపీఎం పార్టీ తరఫున జిల్తా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

# రంజాన్‌లో ఈతర్ సువాసనలు

### నూట ఇరువై ఆరు సంవత్సరాలుగా ఇతర్ విక్రయిస్తున్న శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ కుటుంబం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చి31):రంజాన్ మాసంలో ముస్లింలుఎక్కువగా ఈతర్ (అత్తరు)ను వినియోగిస్తుంటారు.నూట ఇరువై ఆరు సంవత్సరాలు గా ఇతర్ విక్రయిస్తున్న శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం నగరానికి సువాసనలు పంచుతోంది.రంజాన్ మాసంలో ఈతర్ ను ఇష్టపడని వారుండరు. ప్రస్తుతం ఈతర్ వినియోగంపై అన్ని వర్గాల వారు ఆసక్తి చూపిస్తున్నారు. ఇటీవల పండుగలు, పెళ్ళిళ్ల సీజన్ లో వీటి విక్రయాలు భారీగా జరుగుతున్నాయి. దీనిని బట్టి ఈతర్ ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఖనోజ్ లో ఈతర్ ఎక్కువగా తయారు అవుతుంది. ఇది ఎంతకాలం భద్రపరిస్తే అంత సువాసన వెదజల్లుతుంది. దర నిలువ ఉన్న కాలాన్ని బట్టి ఉంటుంది. నకిలీ ఈతర్ ను వాసన చూసి చెప్పేయొచ్చు. వీటిని తొలుత చేసిన కుప్పిలతో ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి రవాణా చేస్తారు.ప్రస్తుతం అల్యూమినియం పాత్రలో వినియోగించే వారు.ఇప్పుడు గాజు పాత్రలు మంచివే అయినా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించే సమయంలో ధ్వంసమయ్యే అవకాశం ఉంది. అందుకనే తోలు లేదా అల్యూమినియం పాత్రల్లో ఎక్కువగా రవాణా చేస్తారు. కొందరికి ఈతర్ వాడకం తెలియడం లేదు. సమయం కాని సమయంలో ఒంటికి వస్తే ఆనారోగ్యాల బారిన పడతారు. వేసవి కాలంలో ఖస్, ఇత్రిఫిల్ సువాసనను ఇస్తూ చల్లదనాన్ని అందిస్తాయి. చలి. వర్షాకాలాల్లో సమా మాతుల్, అంబర్, హిన్, జాఫ్రాన్, మిష్, దహనుల్ ఊద్ వంటి ఈతర్లు వాడాలి. ఇవి వెచ్చదనాన్నిస్తాయి.::ఈతర్ లో అనేక రకాలున్నాయి.::వాటిలో జన్నతుల్ ఫిర్ దౌస్ , పహడిపూల్, హరా గులాబ్, అరుస, నౌషాద్,సమామాతుల్, అంబర్, హి, జాఫ్రాన్, మష్, దహనుల్ ఊద్, కచ్చికలి, మొగ్రా ముఖ్యమైనవి. కృత్రిమంగా తయారు చేసేవి ఎన్ని ఉన్నా అవి పెట్టిన మరుక్షణమే వాసన రాదు. అసలు సిసలైన ఈతర్ అంటే ఒకసారి పూసుకున్నాక రెండు, మూడు సార్లు దుస్తులు ఉతికినా దాని సువాసన తొందరగా పోదు.::నాణ్యతను బట్టి ధర::ఈతర్ ధర సువాసన, నాణ్యతను బట్టి చిన్నపాటి సీసాకు రూ యాభై నుంచి ఆపైనఉంటుంది.నాణ్యమైన ఇతర్లు రెండు వందల నుంచి ఇరువై వేలవరకు ఉంటుంది గుళజార్హౌస్ సమీపంలో హైదరాబాద్ పెర్ఫ్యూమ్మర్స్‌యజమానూలు శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం 1896లో పురం దాసజీ ఇతర్ విక్రయలు ప్రారంభించిగా ఆ తర్వాత వారి కుమారులు రంచోర్ దాస్, సురేందర్ ప్రసాద్ లు ఇతర్ విక్రయించగా ప్రస్తుతంశైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం నగరానికి సువాసనలునూట ఇరువై ఆరు సంవత్సరాలుగా ఈతర్. తయారు చేస్తూ షాపులో విక్రయిస్తుండడమే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు.నాణ్యమైన ఈతర్ తయారు చేస్తుండడంతో వీరి పేరు ప్రపంచ ఇతర్ ప్రముఖు లా జాబితాలో ఉన్నారు. హైదరాబాద్ లో వీరి వద్ద నాణ్యమైన ఇతర్ లభిస్తుందని ఆ పుస్తకంలో నమోదై ఉంది.

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 31) : శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర డైరీ డెవలెప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రమేష్, నర్ఖుడ ఎంపీటీసీ అశోక్, బంగారం కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణేష్ నాయక్, బషీర్, కొమురయ్య, సిహెచ్ శేఖర్ యాదవ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్, శ్రీను నాయక్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్, శ్రీను నాయక్, దేవేందర్, రాకేష్, సత్యం, సంజు, మహేష్ యాదవ్, శ్రీరాములు, నాగేష్, కిరణ్, సిద్దు, విజయ్, రఘు, శివ యాదవ్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.



# దెబ్బడగూడలో ఘనంగా ఈదమ్మ బోనాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన తీగల అనితారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, ఏనుగు జంగారెడ్డి కుటుంబ సభ్యులు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో ఆదివారం ఈదమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆకాంక్షించినట్లు తెలిపారు.

# చల్లా నర్సింహారెడ్డికి సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డికి ప్రభుత్వం అర్బన్ ఫైనాన్స్ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి విస్లావత్ ఆంజనేయులు,మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, నాయకులు కె.మోహన్ నాయక్, జానియా నాయక్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మాంచి శుభాకాంక్షలు తెలిపారు.

# అనుమానాస్పందంతో ఓ వ్యక్తి మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 31) ః అనుమానాస్పదంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... కొత్తూర్ మండలం ఇన్మల్ నర్వ గ్రామానికి చెందిన అబ్దుల్ షేక్ మహ్మద్(50) బొమ్మలు అమ్ముకుంటూ జీవిస్తున్నాడు. గత ఐదేళ్ల క్రితం మహమ్మద్ భార్య చనిపోవడంతో షాద్‌నగర్ జేపీ దర్గా వద్ద భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత మూడేళ్ల నుండి మహమ్మద్ తన కుటుంబాన్ని వదిలి అదే గ్రామానికి చెందిన బీబీబేగం, రజియాబేగం, జియాగూడకు చెందిన ఖాదర్లతో కలిసి వివిధ జాతర్లలో బొమ్మలు అమ్ముకుంటూ వారితో కలిసి జీవిస్తున్నాడు. గత రెండు నెలల క్రితం మహమ్మద్ బీబీ బేగం, రజియాబేగం, ఖాదర్లతో కలిసి చేవెళ్లకు వచ్చారు. చేవెళ్లలోని సీపీఐ కాలనీలో ఇంటిని అద్దెకు తీసుకుని నివసిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో కల్లు, మద్యం సేవించి మహమ్మద్ తను అద్దెకు ఉంటున్న ఇంట్లోనే పడుకున్నాడు. రాత్రి 9ః30గంటల సమయంలో అద్దెకు ఉంటున్న ఇంటి వెనుకాల మహమ్మద్ మృతదేహం ముక్కులో నుంచి రక్తస్రావం జరిగి దుప్పటితో చుట్టి ఉంది. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి రాజనర్సింహ,ఎమ్మెల్యే గాంధీ






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : హైదరాద్‌లో ఎంతో కాలంగా కూకట్పల్లి హౌసింగ్ బోర్డులోని రోడ్ నంబర్ 4లో విశేష వైద్య సేవలందిస్తున్న పల్స్ హార్ట్ హాస్పిటల్స్, నేడు తన రెండో శాఖని మియాపూర్లో ఏర్పాటు చేశారు. ఈ పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరకపూడి గాంధీతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి పౌరుడికి నాణ్యమైన అందుబాటు ధరలలో ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. దిగువ,మధ్యతరగతి జనాభా యొక్క ఆరోగ్య స్థితిని మెరుగుపరచడానికి చిన్న మధ్య తరహా ఆసుపత్రులను ప్రోత్సహించడంలో తన ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు వైద్య నిపుణులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. పల్స్ హార్ట్ ట్రస్ట్ అందిస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో తాను భాగమైన సందర్భాలను గుర్తు చేసుకున్నారు.

తెలంగాణలోని ప్రతి ప్రాంతంలోనూ వేగవంతమైన మరియు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ఆరోగ్య సంరక్షణ వికేంద్రీకరణ అవసరమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నొక్కి చెప్పారు. పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అనేది గుండె, మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్గా వైద్య సేవలందిస్తోంది. ఇది అత్యాధునికమైన వైద్య సౌకర్యాలతో గుండె జబ్బుల చికిత్సలను అందించడంలో ఎంతో ప్రసిద్ధి చెందింది. నూతనంగా ఏర్పాటు చేయబడిన ఈ హాస్పిటల్స్ నందు 100 పడకల సదుపాయంతో అత్యాధునిక కార్డియాక్ క్యాథ్లాబ్, అధునాతన ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో ఉన్నతమైన క్రిటికల్ కేర్, జనరల్ మెడిసిన్, జాయింట్ రీప్లేస్మెంట్, పల్మోనాలజీ, యూరాలజీ, గైనకాలజీ, డెర్మటాలజీ, స్పైన్ సర్జరీ, గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాలలో పాటు, క్వాటర్నరీ కార్డియాక్ కేర్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్థిక, ప్రణాళికా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఐఏఎస్, మల్టీజోన్ -1, పోలీస్ శ్రీ ఎ.వి. రంగనాథ్ , తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు . విట్టల్, భారతీయ చలనచిత్ర దర్శకుడు బి. సుకుమార్ విశిష్ట అతిథులుగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

# యోగా కేవలం వ్యాయామం కాదు.. ఒక జీవన విధానం

## కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : యోగా కేవలం వ్యాయామం కాదు.. ఒక జీవన విధానమని సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ గోకరాజ్ రంగరాజు ఇంజనీరింగ్ కళాశాల దగ్గర పతంజలి యోగ ఆధ్వర్యంలో నిర్వహించిన కుటుంబ యోగా దినోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని యోగా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరికీ యోగా కుటుంబ దినోత్సవ శుభాకాంక్షలు తెలువుతూ యోగా చేయడం వలన మనిషి ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారని, రోజు ఒక గంట పాటు యోగా చేస్తే మనము ఏ డాక్టర్ దగ్గరికి వెళ్ళనవసరం లేదని తెలిపారు. యోగతో అనేకమైన రోగాల నుండి కాపాడుకోవచ్చు అన్నారు ముఖ్యంగా బీపీ, షుగర్, క్యాన్సర్ ఉంటే రోగాల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట యోగ చేయాలని సూచించారు. ఇక్కడ పతాంజలి యోగవారు గత రెండు సంవత్సరాల క్రితం ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్నా వారికి అభినందనలు తెలిపారు. ఈ యోగాకు సంబంధించి ఏదైనా అవసరము ఉంటే తనను సంప్రదించవచ్చు అని పతంజలి యోగ వారికి తెలిపారు. అనంతరం పతంజలి యోగ వారు మాట్లాడుతూ మేము రెండు సంవత్సరాల క్రితం ప్రజల ఆరోగ్యాన్ని దృాఎష్టిలో ఉంచుకొని పతాంజలి యోగ అనే పేరుతో ఉచితంగా యోగా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఉచిత యోగా శిక్షణలో ఎంతోమంది ఆసక్తిగా వచ్చి యోగ చేస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో యోగా చేసిన వారికి కరోనా వారి ఇంటి దరిదాపులకు కూడా చేరలేదన్నారు. భారతదేశంలో 90 కోట్ల మంది బీపీ షుగర్లతో బాధపడుతున్నారని బీపీ షుగర్లు కంట్రోల్లో ఉండాలి అంటే యోగ మంచి ఉపశమనమని అన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ నిర్వాహకులు రిటైర్ జడ్జి కే జనార్ధన్, మల్లికార్జున్, ఏ నాగేశ్వరరావు, కే లక్ష్మారెడ్డి, బైండ్ల నగేష్, ఇంద్రసేనారెడ్డి, శ్రీలక్ష్మి, కాశి, ప్రేమ్ కుమార్, ఏనుగుల సత్తిరెడ్డి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జనార్ధన్ వాడ బస్తి నూతన కమిటీ ఎన్నిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బస్తీ కమిటీలు సమస్యల పరిష్కారానికి వారదులుగా పనిచేస్తాయని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం హిమాయత్ నగర్ లోని జనార్దన్ వాడ బస్తి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులను కార్పొరేటర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... బస్తీ కమిటీలు అభివృాఎద్ధిలో ప్రజల కండ్లు, చెవుల లా పనిచేయాలన్నారు. బస్తీల సమస్యలను ప్రజా ప్రతినిధులకు చేర్చడంలో ముఖ్యపాత్ర వహిస్తాయని వెల్లడించారు. అత్యంత బాధ్యతాయుతమైన కమిటీలో ఉన్నవారు జాగ్రత్తగా ప్రజలతో నడుచుకోవాలని చెప్పారు. నూతన కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఉపాధ్యక్షులు కిరణ్ , ఇతర సభ్యులు నిరంతరం బస్తీ వాసులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. వారికి కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బస్తీ వాసులు సీసీ కెమెరాలు, కమ్యూనిటీ హాల్, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కమిటీ చూయించిన అభివృాఎద్ధి పనులను ఎలక్షన్ అనంతరం పూర్తి చేస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

# అయ్యప్ప జయంతి వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్.. తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవర్తి ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ హోంజే బాబా హాల్ లో ఏర్పాటు చేసిన అయ్యప్ప జయంతి వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. అయ్యప్ప స్వామి జయంతి సందర్భంగా జగద్గురువు విద్యా శంకర భారతీ స్వామి ఆశీస్సులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పొందారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కుమార స్వామి ,రాజు ,మల్క రమదేవి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072